ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గత రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు . దేశాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.
2. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి జన్మాన్ అభియాన్ పై జాతీయ డిఎంల సమావేశాన్ని నిర్వహించనుంది.
3. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఆఫ్‌షోర్ మైనింగ్ వేలాలను ప్రోత్సహించడానికి కేంద్రం త్వరలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ను ప్రారంభిస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.
4. HIL లీగ్ లో ఈరోజు, మహిళల విభాగంలో, JSW సూర్మా హాకీ క్లబ్ జట్టు రాంచీలో సాయంత్రం ఒడిశా వారియర్స్‌తో ఆడుతుంది. పురుషుల విభాగంలో UP రుద్రాస్ రాత్రి రూర్కెలాలో టీమ్ గోనాసిక తో తలపడనుంది.

## TRUMP OATH

అమెరికా 47వ అధ్యక్షుడిగా లో డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేశారు . రెండవ సారి పదవీకాలానికి గాను ట్రంప్ చేత ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ గత రాత్రి వాషింగ్టన్ DCలోని కాపిటల్ రోటుండాలో ప్రమాణ స్వీకారం చేయించారు. JD వాన్స్ ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు . ఆయన చేత జస్టిస్ బ్రెట్ కవనాగ్ ప్రమాణ స్వీకారం చే యించారు. 40 ఏళ్ల వయసులో వాన్స్ 50వ ఉపాధ్యక్షుడిగా, అమెరికా చరిత్రలో మూడవ అతి పిన్న

వయస్కుడు అయ్యా రు. కాగా, దేశా ధ్యక్షుడు ట్రంప్ తన ప్రారంభ ప్రసంగంలో ధరలను తగ్గించడంలో సహాయపడటానికి జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితిని ప్రకటించారు . భారీ ఖర్చుల వల్ల దారి తీసిన ద్రవ్యోల్బణ సంక్షోభం , పెరుగుతున్న ఇంధన ధరల వల్ల సంభవించిందని ఆయన స్పష్టం చేశా రు. వస్తువుల ధర లను తగ్గించడానికి త మ విస్తృ త అధికారాలను ఉపయోగించాల్సిం దిగా క్యాబినెట్ సభ్యులను ఆదేశిస్తానని కూడా కొత్త అధ్యక్షుడు వాగ్దానం చేశారు. అమెరికా స్వర్ణయుగం తన నాయకత్వంలో ఇప్పుడే ప్రారంభమవుతుందని ప్రకటించారు. స్వచ్ఛ ఇంధన చర్యలను ఉపసంహరించుకోవడంతో సహా తాను తీసుకోబోయే అనేక కార్యనిర్వాహక చర్యలను వివరించారు. అమెరికా కార్మికులు , కుటుంబాలను రక్షించడానికి వాణిజ్య వ్యవస్థను వెంటనే సరిదిద్దాలని అంటూ అధ్యక్షుడు , తమ పౌరులను సంపన్న వంతులను చేసుకోవడానికి విదేశా లపై సుంకాలు , పన్నుల ను విధిస్తామని కూడా పేర్కొన్నా రు.

NSD

**PM - TRUMP**

అమెరికా సంయుక్త రాష్ట్రాల 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. రెండు దేశాలకు ప్రయోజనం చేకూర్చడానికి , ప్రపంచానికి మెరుగైన భవిష్యత్తును రూపొందించడానికి మరోసారి కలిసి పనిచేయాలని తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నా రు . రాబోయే కాలంలో విజయవంతం గా తమ పదవీకాలం కొనసాగించాలని అమెరికా అధ్యక్షుడికి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు.

**JAISHANKAR-TRUMP OATH**

గత రాత్రి వాషింగ్టన్‌లో జరిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక రాయబారిగా డాక్టర్ జైశంకర్ ప్రాతినిధ్యం వహిం చారు. ముందుగా, వాషింగ్టన్, DCలోని సెయింట్ జాన్స్ చర్చిలో జరిగిన ప్రారంభోత్సవ దిన ప్రార్థనలో

జై శంకర్ పాల్గొన్నారు.

NSD

## SHIVRAJ-REVIEW MEETING

కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న వ్యవసాయ సమస్యలపై మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రబీ పంటల సాగు పురోగతి, వాతావరణ పరిస్థితులు , జాతీయ తెగులు నిఘా వ్యవస్థ ( NPSS) ద్వారా తెగులు నిఘా , వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించిన అనేక అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వ్యవసాయ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం చర్చలు జరపాలని చౌహాన్ సీనియర్ అధికారులను ఆదేశించారు.

NSD

## PM JANMAN CONFERENCE

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి జన్మాన్ అభియాన్ పై జాతీయ డిఎంల సమావేశాన్ని నిర్వహించనుంది. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరం, గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయ్కే కూడా ఈ సమావేశానికి హాజరవుతారు. ఆవాసం, రోడ్ల గ్రామీణాభివృద్ధి, పాఠశాల హాస్టళ్లు, తాగునీరు, అంగన్వాడీల నిర్వహణ, బహుళ ప్రయోజన కేంద్రాల నిర్వహణతో సహా అభియాన్ కింద ఆరు ప్రధాన రంగాలపై ఈ సమావేశం దృష్టి సారిస్తుంది. అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశం ఉన్న జిల్లాల్లో ఉత్తమ పద్ధతులను అమలు చేయ డం, పురోగతిని సులభతరం చేయడం ఈ సమావేశం లక్ష్యంగా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికతకు అనుగుణంగా , మిషన్ లక్ష్యాలను వేగవంతం చేయడం , ఉద్దేశించిన ప్రయోజనాలు చివరి మైలు వరకు చేరేలా చూసుకోవడం కూడా దీని లక్ష్యం. కాగా, 18 రాష్ట్రాల నుండి మొత్తం 88 జిల్లాలు తమ చర్చల ద్వారా ప్రధానమంత్రి జన్మాన్ అభియాన్ అమలు కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొంది స్తాయని గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

NSD

## KISHEN REDDY-NCMM

దేశీయ ఉత్పత్తిని పెంచడానికి , దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి , ఆఫ్‌షోర్ మైనింగ్ వేలాలను ప్రోత్సహించడానికి కేంద్రం త్వరలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ (NCMM)ను ప్రారంభిస్తుందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు . అదే సమయంలో స్థిరమైన మైనింగ్ కార్యకలాపాలకు రాష్ట్రాలు సహకరించాలని ఆయన కోరారు. ఒడిశాలోని కోణార్క్ లో నిన్న జరిగిన 3వ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... లిథియం, కోబాల్ట్, రాగి, నికెల్, అరుదైన భూమి మూలకాలను కీలకమైన ఖనిజాలుగా పిలుస్తారని, ఇవి రక్షణ పరికరాలు , కీలక సాంకేతిక పరిజ్ఞానాల తయారీకి చాలా ముఖ్యమైన ఖనిజాలని తెలిపారు. కీలకమైన ఖనిజాల విషయంలో మన దే శం ఇప్పటికే ప్రపంచ వేదికపై తన స్థానాన్ని సంపాదించుకుందని , ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు రెండూ కలిసి పనిచేయాలని బొగ్గు , గనుల మంత్రిత్వ శాఖ కోరుకుంటోందని మంత్రి అన్నారు. మన దేశం 48 కీలకమైన ఖనిజ బ్లాకుల వేలాన్ని ప్రారంభించిందని , 24 విజయవంతంగా కేటాయించబడ్డాయని కిషన్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి , బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్రాల గనుల మంత్రులు , కేంద్రంలోని సీనియర్ అధికారులు నిన్న ప్రారంభమైన రెండు రోజుల సమావేశానికి హాజరవుతున్నారు.

NSD

## DEFENCE-REPUBLIC DAY

ఢిల్లీలో జరిగే 2025 గణతంత్ర దినోత్సవ కవాతు భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని , సైనిక పరాక్రమాన్ని ప్రదర్శించనుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు కావడంపై, జన్ భాగీదారిపై ప్రత్యేక దృష్టి సారించనుంది. ఈ సంవత్సరం, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈ కవాతులో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఇండోనేషియా నుండి 160 మంది సభ్యుల కవాతు బృందం , 190 మంది సభ్యుల బ్యాండ్ బృందం భారత సాయుధ

దళాల బృందాలతో పాటు కర్తవ్య పథ్ వద్ద కవాతులో పాల్గొంటాయని ప్రకటించారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు , ప్రభుత్వ విభాగాల నుండి 31 శకటాలు కూడా పాల్గొంటాయని , ఇవి స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్ అనే ఇతివృత్తాన్ని ప్రదర్శిస్తాయని ఆయన తెలిపారు. కవాతులో రెండు శకటాలు రాజ్యాంగం 75 సంవత్సరాలను గుర్తుచేస్తూ ప్రదర్శించబడతాయని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశం, సమాజం నిర్మాణానికి సేవలందించిన 34 విభాగాల నుండి సుమారు పది వేల మంది ప్రత్యేక అతిథులను ఈ కవాతుకు ఆహ్వానించారు. కీలకమైన ప్రభుత్వ పథకాలలో రాణించిన గ్రామాల నుండి వచ్చిన సర్పంచ్‌లు , ఇతరులు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు.

NSD

## DELHI ELECTION – CANDIDATES

70 స్థానాలు గల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక ఆరు వందల 99 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో మిగిలారు. నామినేషన్ల ఉపసంహరణకు నిన్న చివరి తేదీ. కాగా, న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 23 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, అత్యల్పంగా పటేల్ నగర్ , కస్తూర్బా నగర్ స్థానాల్లో ఐదుగురు అభ్యర్థులు ఉన్నారు. వెయ్యి 522 నామినేషన్లలో మొత్తం 487 నామినేషన్లు తిరస్కరించబడ్డాయని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ వచ్చే నెల 5వ తేదీన జరుగుతుంది. కౌంటింగ్ ఫిబ్రవరి 8న జరుగుతుంది.

NSD

## HOCKEY-HIL

నిన్న సాయంత్రం రూర్కెలాలోని బిర్సా ముండా హాకీ స్టేడియంలో జరిగిన పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో, JSW సూర్మా హాకీ క్లబ్ జట్టు 2-1 తేడాతో శ్రాచి రార్హ్ బెంగాల్ టైగర్స్ ను ఓడించింది. JSW సూర్మా తరపున ప్రభ్జోత్ సింగ్ , మనీందర్ సింగ్ గోల్స్ సాధించగా , జుగ్రాజ్

సింగ్ టైగర్స్ తరఫున ఏకైక గోల్ సాధించారు. కాగా, ఈ లీగ్ లో తమిళనాడు డ్రాగన్స్ 15 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, హైదరాబాద్ తుఫాన్స్ 13 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది. ఇలా ఉండగా, మహిళల హాకీ ఇండియా లీగ్‌లో , JSW సూర్మా హాకీ క్లబ్ జట్టు నిన్న సాయంత్రం రాంచీలోని మారంగ్ గోమ్కే జైపాల్ సింగ్ ముండా హాకీ స్టేడియంలో ఢిల్లీ SG పైపర్స్ పై 5-1 తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సూర్మా హాకీ క్లబ్ లీగ్‌లోని నాలుగు జట్లలో తొమ్మిది పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకో గా, ఎనిమిది పాయింట్లతో ఒడిశా వారియర్స్ రెండో స్థానంలో నిలిచింది. ఈరోజు, మహిళల విభాగంలో, JSW సూర్మా హాకీ క్లబ్ జట్టు రాంచీలో సాయంత్రం 6 గంటలకు ఒడిశా వారియర్స్ తో ఆడుతుంది. పురుషుల విభాగంలో UP రుద్రాస్ రాత్రి 8:15 గంటలకు రూర్కెలాలో టీమ్ గోనాసిక తో తలపడనుంది.

NSD

**NIGERIA-TANKER TOLL**

నైజీరియాలో, జరిగిన ఇంధన ట్రక్ పేలుడులో మరణించిన వారి సంఖ్య 9 8 కి పెరిగింది. 69 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని ప్రాంతీయ అత్యవసర సంస్థ అధిపతి తెలియజేశారు. ఉత్తర నైజర్ రాష్ట్రంలోని డిక్కోలో శనివారం పెట్రోల్ ట్రక్ బోల్తా పడి పేలిపోయింది. శిథిలాల నుండి ఇంధనం తీసుకోవడానికి గుమిగూడిన వ్యక్తులు ఈ పేలుడులో మరణించారు.

NSD

**SHUKLA MP-II 21.01.2025**

**TRUMP OATH**

Donald Trump has been sworn in as the 47th President of the United States, taking the oath of office for his second term. Chief Justice John Roberts administered the oath at the Capitol Rotunda in Washington DC, last night. Cannons were fired in salute as Hail to the Chief played. JD Vance took the oath as Vice President, administered by Justice Brett Kavanaugh. At 40, Vance became the 50th vice president and the third youngest in US history. In his inaugural address, President Trump declared a national energy emergency to help lower prices, a key campaign promise. He asserted that the inflation crisis was caused by massive overspending and escalating energy prices. The new president also

pledged to direct his Cabinet to use their vast powers to reduce the cost of goods. He vowed to put America first as he marked the beginning of a new chapter for the country, declaring that the golden age of America begins right now under his leadership. Highlighting several executive actions he plans to take, including rolling back clean energy initiatives, President Trump pledged that, he would end the Green New Deal and revoke the electric vehicle mandate. He emphasized that these steps will save the auto industry and fulfill his sacred pledge to America's great auto workers.

**CB/BAIG/CB/0358**
**SHUKLA MP-I 21.01.2025**
**PM - TRUMP**

Prime Minister Narendra Modi has congratulated to President Donald Trump for taking over as the 47th President of the United States of America. In a social media post, the Prime Minister said that he is looking forward to working closely together once again, to benefit both countries, and to shape a better future for the world. Mr. Modi also expressed wishes to USA president for a successful term ahead.

**CB/RAHISUDDIEN/0421**
**BAIG:MS NP-I 20.01.2025**
**JAISHANKAR-TRUMP OATH**

External Affairs Minister Dr. S. Jaishankar attended the swearing-in ceremony of President Donald Trump in Washington tonight. Dr. Jaishankar is representing Prime Minister Narendra Modi as a special envoy at the ceremony. Earlier today, he also participated in the inauguration day prayer service at St. John's Church in Washington, DC.

**SAKLEN/2344**

**GAURAV EP-I 20.01.2025**
**SHIVRAJ-REVIEW MEETING**

Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan today held a review meeting on agricultural issues with the senior officials of the ministry. In a statement, the Ministry said several issues related to the progress of rabi sowing, weather conditions, pest surveillance through the National Pest Surveillance System (NPSS), and marketing of agri-products were discussed. It said that Mr. Chouhan also

asked senior officers to consistently engage with state governments on agricultural issues.

**SAKLEN/2034 HRS**

**SHUKLA MP-I 21.01.2025**

**PM JANMAN CONFERENCE**

Union Ministry of Tribal Affairs will organize the National Conference of DMs on PM JANMAN at Bharat Mandapam in New Delhi today. Tribal Affairs Minister Jual Oram and Minister of State for Tribal Affairs Durgadas Uikey also attend the conference. The focus of the conference will be on six core areas under the Abhiyan, including Rural Development (Awas and Roads), Hostels (schools), Drinking Water, Operationalization of Anganwadis, and the operationalization of Multi-Purpose Centers. The conference aims to share best practices and facilitate progress in districts that have significant potential for improvement. It will also work to ensure the objectives of the Mission are expedited, ensuring that the intended benefits reach the last mile, in line with the vision of Prime Minister Narendra Modi. The Ministry of Tribal Affairs has informed that a total of 88 districts from 18 states will engage in discussions and share insights, drawing out an action plan for the implementation of PM JANMAN. Through this conference, the Ministry aims to bridge the gap between policy and grassroots, significantly expediting the implementation of PM JANMAN, and ensuring its benefits reach every corner of the participating states.

**CB/RAHISUDDIEN/0419**

**GAURAV::HC EP-I 20.01.2025**

**KISHEN REDDY-NCMM**

Union Minister for Coal and Mines G. Kishan Reddy today said the Centre will soon launch the National Critical Mineral Mission (NCMM) to enhance domestic production, reduce import dependence, and encourage offshore mining auctions, while urging states to cooperate for sustained mining activities. Speaking at the 3rd National Mining Ministers' Conference this morning in Konark, Odisha, he said lithium, cobalt, copper, nickel, and rare earth elements are known as critical minerals, which are essential for manufacturing defense equipment and key technologies. The Minister said India has already made its place on the global platform for critical minerals, and the Coal and Mines Ministry wants both the public and private sectors to work in tandem in this regard. Mr. Reddy also announced that India had launched the auction of 48 critical mineral blocks, with 24 successfully

allotted. Chief Minister Mohan Charan Majhi, Bihar's Deputy Chief Minister Vijay Kumar Sinha, Telangana Deputy Chief Minister Bhatti Vikramarka Mallu, and mines ministers from several other states, along with senior officials of the Centre, are attending the two-day conference that commenced today.

<><>**Prakash Dash, Bhubaneswar, MAIL, 2001 HRS**

**SHUKLA MP-I 21.01.2025**

**DEFENCE-REPUBLIC DAY**

Republic Day Parade 2025 is set to showcase India's cultural diversity and military prowess with the special focus on 75 years of enactment of the constitution and Jan Bhagidari. This year, Indonesia's President Prabowo Subianto will be the Chief Guest at the parade. Addressing the media in New Delhi, Defence Secretary Rajesh Kumar Singh announced that a 160-member marching contingent and a 190-member band contingent from Indonesia will participate in the Parade at Kartavya Path, alongside contingents from the Indian Armed Forces. He added that 31 tableaux from various States, Union Territories, and Central Government Ministries and Departments will also take part, showcasing the theme Swarnim Bharat: Virasat aur Vikas. The Ministry further noted that two tableaux during the parade will commemorate 75 years of the Constitution. Floral decorations and view cutters will highlight the theme, and at the end of the program, balloons with a special message banner will be released.

Around ten thousand special guests from 34 categories have been invited to honour their contributions to nation and society building. These guests, including Sarpanches from villages excelling in key government schemes, have been selected as the Government's Special Guests to witness the event. The Ministry emphasized that these individuals are achievers and the best performers in their respective fields, embodying the spirit of Swarnim Bharat.

**CB/BHUPENDRA/0423**

**SHUKLA MP-I 21.01.2025**

**DELHI ELECTION - CANDIDATES**

A total of six hundred 99 candidates have been left in the fray for 70 seats, after withdrawal of candidature for the Delhi Assembly elections. Yesterday was the last date to withdraw nominations. The highest number of 23 candidates are in New Delhi assembly constituency, while the lowest number of five candidates are in Patel Nagar and Kasturba Nagar seats. As

per the Chief Electoral Officer, a total of 487 nominations have been rejected out of one thousand 522 nominations. The Voting for the Delhi Assembly elections will be held on the 5th of next month and the counting will take place on 8th February.

**CB/RAHISUDDIEN/0429**

**SHUKLA MP-II 21.01.2025**

**HOCKEY-HIL**

In the Men's Hockey India League, HIL, JSW Soorma Hockey Club defeated Shrachi Rarh Bengal Tigers 2-1 at the Birsa Munda Hockey Stadium in Rourkela last evening. Goals were scored by Prabhjot Singh and Maninder Singh for JSW Soorma, while Jugraj Singh netted the lone goal for the Tigers. This win was significant for Soorma as it marked only their second outright victory in the league. With Phase II underway, they now need to win every game to stay in contention for the play-offs. Tamil Nadu Dragons are leading the standings with 15 points, followed by Hyderabad Toofans with 13 points. In the Women's section, JSW Soorma Hockey Club triumphed over Delhi SG Pipers 5-1 last evening at the Marang Gomke Jaipal Singh Munda Hockey Stadium in Ranchi. This victory propelled Soorma Hockey Club to the top of the standings with nine points among the four teams in the league, followed by Odisha Warriors with eight points. Today, in Women's section, JSW Soorma Hockey Club will take on Odisha Warriors in Ranchi at 6 PM IST, while in Men's section UP Rudras will take on Team Gonasika in Rourkela at 8:15 PM IST.

**MANIK/CB/BAIG/NET/0406**

**BAIG: MS NP-II 20/01/2025**

**NIGERIA-TANKER TOLL**

In Nigeria, the death toll from a weekend fuel truck blast has risen to 98 after more bodies were recovered from the wreckage on Monday. The head of the regional emergency agency reported that at least 69 people are receiving treatment in hospitals. The incident occurred on Saturday in Dikko, northern Niger State, when a petrol truck overturned and exploded. People who had gathered to scoop fuel from the wreckage were killed in the blast. According to the Niger State Emergency Management Agency, as many as 80 victims were buried in a mass grave at a health center in Dikko over the weekend. After clearing the wreckage, an additional 12 bodies were discovered on Monday. This accident is the deadliest since a similar

incident in Jigawa State in October, which killed 147 people.
**<><><>BAIG/V.SOURCES/0203 HRS**